జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

జమీన్‌రైతు

జమీన్‌రైతు చందాదారులు 96–97 సంవత్సరానికి ఇంకా చందా చెల్లించనివారు వెంటనే చెల్లించి పత్రికా నిర్వహణకు తోడ్పడ కోరుచున్నాము.

–మేనేజరు

ఒక్కరాత్రిలో అంతా తారుమారు!

జిల్లా తెలుగు దేశం రాజకీయ స్వరూపం ఒకే ఒక్క రాత్రిలో మారిపోయింది. కళ్ళు మూసి తెరిచే లోపల బంధు ఒదుక్కిపోయాయి; ఒకరు బంధుగా మారిపోయాయి. తెలుగు దేశం



కలనిజమైంది

రాజకీయ బ్రహ్మ – చంద్ర బాబు – ఒకే ఒక్క కలం పోటుతో నలుగురు జిల్లా రాజకీయ వాదుల తలరాతలు మార్చి వేశారు. ఇద్దరు మంత్రులు – రమేష్ రెడ్డి, దుర్గా ప్రసాద్ – పదవులూడి తెర వెనక్కి వెళ్తే; ఇద్దరు ఎమ్మెల్యేలు – చంద్ర మోహన్ రెడ్డి, పరసా రత్నం – మంత్రి పదవుల అలంకారంతో తెర ముందుకు వచ్చారు. విధి నాటకంలో



కలచెదిరింది

ఒకటో కృష్ణుడు వెనక్కు వెళ్ళి, రెండో కృష్ణుడు వేదిక పైకి వచ్చినంత సులువుగా జరిగి పోయింది మార్పు.

ఇది అనుకోకుండా జరిగిందనే కాని, ఊహించ కుండా జరిగి పోయిన పరిణామం కాదు. ఉన్న వారికి పుర్వాసన, కొత్త వారికి పదవులు వరకూ వస్తాయనే వార్తలు ఆరు నెలలకు పైనుంచి వినిపిస్తూనే వున్నాయి. మద్యపాన నిషేధానికి ముఖ్యమంత్రితో మెరుపులు తొందర మంత్రి వర్గ విస్తరణను ముందుకు జరిపిం దంతే!

మార్కెటింగ్ మంత్రి రమేష్ రెడ్డిది కేవలం స్వయం కృతాపరాధం. చేజేతులా పదవి పోగొట్టు కున్నారు. లక్ష్మీపార్వతిపై తొలి యుద్ధ భేరి మ్రోగించిన సాహసిగా మంత్రిత్వం బహుమతి పొందారు రమేష్ రెడ్డి. అప్పుడా దూకుడు ప్రదర్శించి వుండి వుండ కుంటే పరిశీలనలో వచ్చి వుండే వాడు కాదు. కాని మంత్రి అయిన క్షణం నుంచి ఆయన దృష్టి మారి పోయింది. దాన్నొక అలంకారంగా తప్ప అవకాశంగా ఏనాడూ భావించ లేదు. తన చుట్టూ ఒక గిరి గీసుకొని; తన బంధువులు, స్నేహితులను మాత్రమే అందులో వుంచుకొని; నెల్లూరు బాస్ ఒక్కడే తన సామ్రాజ్య పరిధిగా భావించి సమయం, శక్తి, అధికారం వృథా



ఎందుకీ శాపం?

చేసుకున్నారు తన పదవిపైన, తన శాఖ పైన కనీస పాటి అవగాహన పెంచుకోకుండా, సమయం వెచ్చించ కుండా పిఏలు, పిఏసల దృష్టికి వదలి పెట్టి, చెడ్డ పేరు తెచ్చుకున్నారు. తన శాఖలో ఏమి జరుగు తున్నదో ఆయనకు తెలియదు; తన శాఖ ద్వారా ప్రజల కెట్లా చేరువ కావచ్చో తెలుసు కోలేదు. ఫలితం – ఈ పరాభవం.

రాజీనామా సమర్పించ డానికి



వూహించని వరం

వెళ్ళినప్పుడు ముఖ్య మంత్రి అదే చెప్పారట. "సారీ రమేష్, నీ పిఏలు, పిఏసల గొడవతో నాకు న్యూసెన్స్‌గా

కొరవ 12 పేజీలో

రూపాయి విలువ సున్నా అయ్యే రోజు దగ్గరలోనే వున్నట్లుంది!

రూపాయి విలువ పతనం చాలా ఆందోళన కరంగా వుంది. 1960నాటి వినియోగదారుల ధరల సూచిక ఆధారంగా రూపాయి విలువను లెక్కించడం ఆనవాయితీ. అంటే 1960లో రూపాయికి రూపాయి విలువ వున్నట్లు లెక్క. ఆ తర్వాత ధరల మార్పులకు అనుగుణంగా రూపాయి విలువను లెక్కిస్తున్నారు. 1960 నుంచి 1970 నాటికి 64పైసలకు చేరింది; 1980లో అది కేవలం 26పైసలతో సమానం; 1990 నాటికి 11పైసలకు దిగజారింది; 1995లో 6.6పైసలకు, 1996లో 5.9పైసలకు పతనమైందని కేంద్ర ఆర్థిక మంత్రి సెలవిచ్చారు. రూపాయి విలువ 17రెట్లు పతనమైనట్లు లెక్క. అంటే 1960లో ఒక్క రూపాయికి దొరికే వస్తువు ఈరోజు 17రూపాయలు చెల్లిస్తేగాని దొరకదని అర్థం. వరాసరిన ధరలు ఈ లెక్కలో పెరిగాయని భావం.

ఇదే రేటులో ధరల పెరుగుదల సంభవిస్తే రూపాయి విలువ సున్నా కావడానికి పెద్ద సమయం పట్టదు. అదెంతో దూరంలో లేదు.

9ప్రణాళికలో ఆంధ్రకు సున్నా

> మూడు దశాబ్దాల్లో రూపాయి విలువ 6 పైసలకు దిగజారింది!

తొమ్మిదవ ప్రణాళికకు ఇంచు మించు 20లక్షల కోట్ల వ్యయం చేయాలని ప్లానింగ్ కమీషన్ నిర్ణయించింది. ఇందులో రహదారుల అభివృద్ధికి 45వేల కోట్లు కేటాయించారు. 1997లో ప్రారంభమయ్యే ఈ పంచవర్ష ప్రణాళిక 2002లో ముగుస్తుంది.

రహదారులకు 45వేల కోట్లు కేటాయించినా అందులో ఆంధ్ర ప్రదేశ్‌కు ఒక్క పైసా కేటాయింపు లేదు. మద్రాసు - మధుర; బొంబాయి - పూనా; బెంగుళూరు - హోసూరు; మద్రాసు - బెంగుళూరు - మంగుళూరు జాతీయ రహదారులను 200 అడుగుల వెడల్పుతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పునర్నిర్మించడానికి మాత్రమే ప్లానింగ్ కమీషన్ నిర్ణయించింది. దేవగౌడ ప్రభుత్వంలోని తమిళ మంత్రులు చాలా తెలివిగా నిధులున్నవని తమ రాష్ట్రానికి లాక్కుపోయారు. తెలుగు మంత్రులు గోళ్ళు గిల్లుకొని చూస్తూ ఉండిపోయారు. మన మద్రాసు - కలకత్తా జాతీయ రహదారిని పూర్తిగా విస్మరించడం చాలా అన్యాయం. కోస్టల్ రోడ్ ప్రతిపాదన సైతం విస్మరించడం జరిగింది.

జివికె కరెంట్‌తో రాష్ట్రమంతా వెలుగు

రాజమండ్రి దగ్గర జేగురుపాడు ప్రాజెక్ట్ కేంద్రంలో మూడవ టర్బయిన్ పనిచేయడం ప్రారంభించింది. దర్శనీయమే దీని కరెంటును నేషనల్ గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు. 150మెగావాట్ల కరెంటును రాష్ట్రానికి అందించ బోతున్నది టర్బయిన్.

దేశం మొత్తం మీద ప్రారంభమైన ప్రైవేట్ విద్యుత్ కేంద్రాలలో నిర్మాణం పూర్తి చేసుకొని ఉత్పత్తి మొదలైన ప్రాజెక్ట్ ఇది ఒక్కటే. నెల్లూరీయులైన శ్రీ జివికె ఈ అపూర్వ ఘనత సాధించారు. ఆయనతో పాటుగా అనుమతి పొందిన ఇతర ప్రాజెక్టులన్నీ ఇంకా నిర్మాణ దశలోనే వున్నాయి. జేగురుపాడులో జివికె ప్రాజెక్టే మొదటి ప్రైవేట్ విద్యుత్ కేంద్రం పరిస్థితి అంతే. వారందరూ ఇలా రాళ్ళు సిమెంట్‌తో కుస్తీ పడుతుంటే జివికె మాత్రం రాష్ట్రానికి కరెంట్ సరఫరా ప్రారంభించేశారు. ఒక నెల్లూరీయుడిగా ఆయన్ను అభినందించడం సముచితం.

> ప్రైవేట్ విద్యుత్ ఉత్పత్తి చేస్తుండేది జివికె ఒక్కడే!

రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చి వుంటే - కృష్ణపట్నంలోనూ ఈపాటికి కరెంట్ దీపం వెలిగించి వుండేవారు జివికె. అర్థం పర్థం లేని రాజకీయ వివాదాలతో ఆ ప్రాజెక్టును అటకెక్కించి దాచిపెడుతున్నారు.

నేటిభారతం

తిరుమూరు సుధాకర రెడ్డి

తిరిగిరాని ఖైదీలు!

డిసెంబర్ 16వ తేదీన న్యూఢిల్లీలో ఇండో-పాక్ యుద్ధం రజతోత్సవాలు అద్భుతావహంగా జరిగాయి. ఆ రోజును 'విజయ్ దివస్'గా పాటించింది, ఒళ్ళు జలదరించే సైనిక విన్యాసాలు ప్రదర్శించింది మన రక్షణ విభాగం! అది బంగ్లాదేశ్ అవతరణ దినం కూడా!

కానీ అదే రోజు కొందరు సైనిక యోధుల పాలిట భయంకర విషాద దినం! 1971లో 14రోజుల పాటు జరిగిన భారత్ - పాక్ యుద్ధంలో ఇరుపక్షాల నుంచి ఎందరో యుద్ధ ఖైదీలు పట్టుబడ్డారు. 1972లో సిమ్లా ఒప్పందం ఫలితంగా వారి మార్పిడి జరిగింది. కానీ కొంత మంది ఖైదీలు మాత్రం ఇప్పటికీ పాకిస్తాన్ జైళ్ళలోనే వుండి పోయారు. వారి సంఖ్య 54 అని పార్లమెంటులో ప్రకటించడం కూడా జరిగింది. వారి విడుదల కోసం వారి కుటుంబాలు ఇంత కాలం ఎంతగానో తపించి పోతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నాయి. ఆ వీరుల కుటుంబాలకు ఫించన్లు పారేసి వాళ్ళ నోళ్లు మూయించింది ప్రభుత్వం! అంతే కానీ ఆ ఖైదీలకు జైళ్ళ నుంచి విముక్తి కలిగించ లేకపోయింది! వాళ్ళు చనిపోయినట్లుగా వారి బంధువుల చేత బలవంతంగా స్టేట్‌మెంట్లు తీసుకొంది! ఇదేనా మనం మన సైనికుల పట్ల చూపే కృతజ్ఞత?

గర్వకారణం - మన యాత్రా పర్వం!

'ప్రేమ యాత్రలకు బృందావనము నందనవనము ఏలనో' అనుకొనే రోజులు కావివి! మన దేశంలో దేశీయ యాత్రికుల సంఖ్య రోజు రోజుకూ పెరిగి పోతున్నది. 1992లో వీరి సంఖ్య 6కోట్లు కాగా 1995లో అది 10 కోట్లకు పెరిగింది. ఇదే సంవత్సరంలో మన దేశంలోకి వచ్చిన విదేశీ యాత్రికుల సంఖ్య 20లక్షలు మాత్రమే! విదేశీ యాత్రికులను ఆకర్షించడంలో రాజస్థాన్ ముందడుగు వేసింది - ఆంధ్ర ప్రదేశ్ ఎక్కడుందని అడగ నవసరం లేదు - అట్టడుగున్నే వుందండి!

బొమ్మలకు మాత్రమే!

గత వారం ఢిల్లీ విశ్వ విద్యాలయానికి అనుబంధంగా ఇంటర్ నేషనల్ స్టూడెంట్స్ హౌస్ విద్యార్థులు మూడు రోజుల పాటు నిరాహార దీక్ష చేశారు - వాళ్ళ డిమాండ్ హాస్టల్‌లోకి స్త్రీలను అనుమతించాలి అనేది - ఓ.కె. అనుమతిస్తాం అన్నారు అధికారులు. అయితే వయ్యారి భామలను కాదు; బొమ్మలను, అమ్మలను కొందరివో ఆంటీలను మాత్రమే! ఇటీవల ఢిల్లీ యూనివర్సిటీ హాస్టళ్ల విద్యార్థులు 'చెల్లెళ్ళ' పేరుతో ప్రియురాళ్ళను రాత్రివేళల్లో రూములకు తెచ్చుకోవడం పరిపాటి అయిపోయింది. దాంతో అన్ని హాస్టళ్ళలో స్త్రీల ప్రవేశాన్ని నిషేధించారు. ఒక్క ఇంటర్ నేషనల్ హాస్టల్‌లో మాత్రమే ఈ మాత్రం సడలింపు జరిగిందట!

మహిళా రిజర్వేషన్లు - మగవారి మాయలు!

చట్ట సభల్లో మూడో వంతు సీట్లను మహిళలకు కేటాయించాలంటూ తల పెట్టిన 81వ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రస్తుతం ఎదురీత ఈదవలసి వస్తోంది. పైకి ఎంతో ఉదారంగా ప్రవర్తిస్తూ, లోలోపల ఈ బిల్లుకు తూట్లు పొడుస్తున్నారట మగ ఎం.పీలు! వెనుకబడిన తరగతుల మహిళలకు ప్రత్యేక కోటా కావాలంటూ చాలా మంది మగవాళ్ళు, ఉమాభారతి వంటి ఆడవాళ్లు ఈ బిల్లును వ్యతిరేకించారు. దానితో బిల్లును సెలెక్ట్ కమిటీకి నివేదించ వలసి వచ్చింది. సి.పి.ఐ.కి చెందిన ఎం.పి. గీతా ముఖర్జీ చైర్మన్‌గా 31మంది సభ్యులతో సెలెక్ట్ కమిటీ ఏర్పడింది. అందులో 14మంది మహిళ లున్నారు. ఇటీవల ఈ కమిటీ తన నివేదికను సమర్పించింది. అయినా ఈ బిల్లు కార్య రూపం దాల్చేటట్లు కనిపించడం లేదు. అందుకు కారణం పురుషాహంకారమే అని గీతా ముఖర్జీ ఆరోపిస్తున్నారు. ఏదో కోణంలో ఈ బిల్లును ప్రతిపాదించారే గాని, అది విచక్షణా యుత మైనది గాదని చాలా మంది పెద్దలు అభిప్రాయ పడుతున్నారు. మహిళా రిజర్వేషన్ల గురించి చట్టాలు, నిర్ణయాలు చేయవలసింది ఆయా రాజకీయ పార్టీలు గాని, పార్లమెంటు కాదని సెలెక్ట్ కమిటీ సభ్యురాలైన జయంతీ పట్నాయక్ ఈ బిల్లుకు తన అసమ్మతి తెలిపారు!

మంచు కొండలో మహాత్ముడు!

మంచు ఖండం అంటార్కిటికాలో మహాత్మాగాంధీ వెలుస్తున్నారు. భారత

కొరవ 7 పేజీలో

కాగితాలతో పనిలేని షేర్ల వ్యాపారం ఈ వారంలోనే ప్రారంభం

✹ షేర్‌కాలం ✹ డాక్టర్ దుర్గాప్రసాద్

దేశంలో ప్రప్రథమంగా నేషనల్ సెక్యూరిటీస్ అండ్ డిపాజిటరీ సంస్థ ఏర్పాటైంది. రేపు 26తేది నుంచి పని చేయడం ప్రారంభిస్తోంది సంస్థ. దీని ప్రధాన లక్ష్యం - షేర్ల వ్యాపారంలో కాగితాల అవసరం లేకుండా చేయడం. అంటే షేర్ సర్టిఫికెట్ల మార్పిడితో పని లేకుండా షేర్లు కొనడం, అమ్మడం అన్నమాట. ప్రారంభ దశగా - రిలయన్స్, సీమెన్స్, హెచ్‌డిఎఫ్‌సి వంటి ఐదు కంపెనీల షేర్లు దీనిలో నమోదయ్యాయి. తమ దగ్గర లిస్ట్ అయ్యే కంపెనీల షేర్ లన్నింటినీ వీరు రికార్డు చేస్తారు. ఎవరెవరి పేరుతో ఎన్నెన్ని షేర్లు వున్నది కంప్యూటర్లలో నిక్షిప్తం చేస్తారు. ఎన్ని షేర్లు కొన్నా, వీరు అన్ని షేర్లకు కలిపి ఒకే ఒక సర్టిఫికెట్ ఇస్తారు; అమ్మినా అంతే. వారిచ్చే సర్టిఫికెట్ - కంపెనీ సర్టిఫికెట్‌తో సమానం. లక్షలలో షేర్లు కొని, అమ్మేవారు ఇప్పటి వరకు లారీ లోడ్లతో ఈ షేర్ కాగితాలను మార్పిడి చేయవలసి వచ్చేది. ఇందులో బాడ్ డెలివరీలు, ఫోర్జరీలు, మిస్సింగులు, తదితర సమస్య లుండేవి. ఇప్పుడు బాధలేవీ వుండవు. షేర్లు కొన్నా, అమ్మినా వెంటనే లావాదేవీ ముగిసి పోతుంది. విదేశీ పెట్టుబడి సంస్థలకు ఇది చాలా వుపయుక్త విధానం - అన్ని అభివృద్ధి చెందిన దేశాలూ ఈ పద్ధతిని అవలంబిస్తున్నాయి.

నయవంచన

దివాలాస్థితి తప్పించుకోవడానికి సారా అమ్మకాలపై ఆశలు పెంచుకొంటూంది రాష్ట్ర ప్రభుత్వం. మద్య నిషేధాన్ని రద్దు చేయడానికి అర్థదారులు వెతుకుతున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. రాజకీయ వాదుల దివాలాలు, విధానాలు, వాగ్దానాలు ఎంత బూటకప్రాయంగా, నీటి బుడగల చందంగా తయారౌతున్నాయో తెలుసుకోవడానికి ఇదొక ఉదాహరణ.

మద్యపాన నిషేధంపై ఎంతటి గంభీరత్వం ప్రదర్శించింది తెలుగుదేశం పార్టీ 1994 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్టీ రామారావు చేసిన ఉద్రేకోపన్యాసాలు, 1996 పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు చేసిన కల్లబొల్లి వాగ్దానాలు ఇంకా ప్రజల చెవుల్లో గింగురు మంటూనే వున్నాయి. యావత్ ఆంధ్ర దేశంలో మహిళా లోకం కొంగుబిగించి, ముక్త కంఠంతో చేసిన సింహనాదాలకు జడిసి కూడా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తటపటాయింపు [illegible] నమలంబిస్తుంటే - ఎన్టీఆర్ వేదికలెక్కి మద్య నిషేధం తథ్యమని గుండెలుబాదుకొని చెప్పారు. చెప్పిన ప్రకారమే - అధికారంలోకి వచ్చిన అరగంటలో సంపూర్ణ మద్య నిషేధం ఫైలుపై సంతకం చేశారు. చంద్రబాబు అదే తీరులో శపథాలు చేశారు.

కాని నిండా రెండేళ్లు నిండకముందే ఆ శకోర ప్రతినలకు, ఉన్మాద వాగ్దానాలకు నూకలు చెల్లి పోయాయి. మద్య నిషేధం అమలులో విఫలమైందని, అసాధ్యంగా పరిణమించిందని సాకులు చెప్పి, పట్టుదలకు [illegible] వింపు [illegible] చంద్రబాబులో వ్యక్తమౌతూ వుంది. ఆయన [illegible] అనుగుణంగానే మద్య నిషేధ కమీషనర్ శ్రీ జస్టిస్ పాన్స్కేన్ [illegible] సమావేశంలో తమ శాఖ వైఫల్యాన్ని ఎంతో స్పష్టంగా వివరించారు. రాజకీయ నాయకులు, అధికార్ల వల్ల మద్య నిషేధం విఫలమౌతూ వుందని; దొంగ సారా విచ్చలవిడిగా పారుతుంటే, దొంగ మద్యం లారీలతో [illegible] దిగుతున్నదని; దీని కోసం మాఫియా గ్యాంగులు ఏర్పడి కోట్లు ఆర్జిస్తున్నాయని చెప్పారాయన. [illegible] ఎల్ - [illegible] వ్యాప్తి [illegible] మద్య నిషేధం అమలు చేయడం [illegible] కూడా చెప్పారు. రాష్ట్రంలో మద్య నిషేధం ఎట్లా తెల్లారు తుందనేది, దాని అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పని చేస్తుందనేది జస్టిస్ పాన్స్కేన్ మాటలే చెప్తున్నాయి. ఒక అధికారిగా ఆయన ఎంతో సాహసించి వాస్తవాలు వెల్లడి చేశారు. అందుకు ఆయన్ను అభినందించాలి.

చంద్రబాబు నాయుడే జస్టిస్ పాన్స్కేన్‌ను ప్రోత్సహించి ఈ ప్రసంగం చేయించారన్నది నిజం. అంతకు రెండు రోజుల క్రితం బిఎసిపి సమావేశంలో ఎమ్మెల్యేల చేత కూడా ఇవే మాటలు చెప్పించారాయన. తెలుగుదేశం పార్టీ సమావేశాల్లో తరచు మద్య నిషేధ వైఫల్యం ప్రస్తావనకు వస్తున్నది వుంది. ముఖ్యమంత్రి ఒక పథకం ప్రకారం ఈ ప్రచారం జరిపిస్తున్నారనడం అతిశయోక్తి కాదు. ఎన్ని ధరలు పెంచినా, కిలో బియ్యం పథకం ఎంత గుదిబండగా మారినా, విద్యుత్ [illegible] కోట్లు వచ్చినా ఏమీ లేదు. అందువల్ల మద్యం తిరిగి ప్రవేశపెట్టి కనీసం రెండువేల కోట్లు ఆర్జిస్తే తప్ప ప్రభుత్వం నెట్టుకురాదని అభిప్రాయంతోనే ఆయన ఎత్తుగడ వేశారని భావించాలి. ఒకేసారి నిషేధం రద్దు చేస్తే అలజడి రేకెత్తి తుంది కాబట్టి ప్రజలను మానసికంగా సన్నద్ధం చేయడానికి దశల వారీ ప్రకటనలు ప్రారంభించారు. విద్యుత్ రేట్ల పెంపకం సమయంలోనూ ఆయన అదే వైఖరి అవలంబించిన సంగతి ఇక్కడ గుర్తుంచు కోవాలి.

మద్య నిషేధం చేసేనాటి దానివల్ల వచ్చే ఆర్థిక లోటు తెలుసు. దానిపై చాలా విస్తృత స్థాయి చర్చ జరిగింది. అందుకు సిద్ధపడి ఎన్టీఆర్ కాని, చంద్రబాబు కాని మద్య నిషేధ ఉద్యమాలు చేశారు. ఆనాడు చూపెట్టి లెక్క ప్రకారం ఏడాదికి రెండు నుండి రు.3,500లకు పెంచారు ఆ వెంటనే విద్యుత్ ధరలు పెంచారు; పన్నులు విధించారు. ఇప్పుడు మళ్లీ అదే పాట పాడుతున్నారు. అది కేవలం నయవంచన. ప్రజలను దగా చేయడం తప్ప వేరు కాదు.

మద్యనిషేధం ఆచరణలో అప్పుడప్పుడు రాతున్న సమస్యలు చాలా సహజమైనవి; ముందుగా వూహించినవి. నిజానికి నిషేధానికి గండి కొడుతున్న రాజకీయ వాదులు తెలుగుదేశం వారిలో, అధికార పార్టీ అండతోనే అవినీతి పరులైన అధికారులు సారా స్మగ్లర్లతో చేతులు కలిపి నిషేధాన్ని నీరుగారుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తే దీన్ని నివారించడం పెద్ద పని కాదు. మద్యం వ్యాపారంతో, స్మగ్లింగ్‌తో సంబంధం కలిగిన నాయకులను గుర్తించి, పార్టీ నుంచి వెలి వేస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటే చాలు. ఎక్కడికక్కడ స్పెషల్ స్క్వాడ్‌లను జారీ చేసి స్మగ్లర్లను [illegible] చేయాలి. కొన్ని సమస్యలు లోటుపాట్లు ఎదురౌ తున్నంత మాత్రాన నిషేధాన్ని అంత త్వరితంగా ఉపసంహరించడం ప్రజలను మోసగించడమే అవుతుంది.

తరతరాలుగా సాంఘిక జీవనంలో అంతర్భాగమై పోయిన ఒక వ్యసనాన్ని అంత త్వరితంగా రూపుమాపడం అసాధ్యం. అందుకు కఠోర దీక్ష, చిత్తశుద్ధి, ఆత్మస్థైర్యం, పట్టు విశ్వాసం, అకుంఠిత నిబద్ధత కావాలి. కనీసం ఐదేళ్ల పాటైనా - అన్ని మార్గాలలో ప్రయత్నాలు చేసి, అప్పుడు అలోచన చేయాలి. తప్ప - ఇంతలోనే విఫలమైందనే సాకుతో చెప్పు చూపడం అనర్థ దాయకం.

నాటు సారా తయారీ, విక్రయ, స్మగ్లింగ్ వంటివి విచ్చలవిడిగా జరగడం; అసాంఘిక శక్తులు ఈ అల్ప సంపాదనకు పాల్పడడం వల్ల మాఫియా గ్యాంగులు ఏర్పడడం; వారి రాజకీయ వాదుల ముసుగులో అధికార పార్టీ అండన చేరి అధికారులను నిర్వీర్యులను చేయడం; నిందితులు ఎమ్మెల్యేల సహకారంతో అవినీతి పరులైన అధికారులు కీలక పదవుల్లో పాతుక పోవడం అన్నీ తెలిసినవే. అన్నీ ప్రభుత్వం తెలుసుకొంటే ఎదొలో పరిష్కరించ గలదు. అవినీతి విశృంఖలంగా జరుగుతున్న - మద్యం విచ్చలవిడిగా పారుతున్న - ప్రజలలో మద్యపానం చాలా వరకు తగ్గిపోయిందన్న సత్యం ప్రతిఒక్కరూ గ్రహించాలి. నిజవరిచయను కొలిన వ్యసనపరులు ఎంత ధరైనా చెల్లించి, దొంగ తనంగా మద్యం సేవిస్తున్నారే తప్ప - 90 శాతం మంది ప్రజలు ఆ మహమ్మారికి దూరంగా బ్రతుకు తున్నారు. కొత్తవారలో, మరీ ముఖ్యంగా [illegible] యువతరంలో మద్య [illegible] దుర్వ్యసనం రూపు [illegible] మాసిపోయింది. ఈ దృష్టితో చూసినప్పుడే ఎన్ని లోపాలు వున్నప్పటికి మద్య నిషేధం కొనసాగించడమే సమంజసం. అది విస్తరించి సారా అంగళ్లకు తలుపులు బార్లా తెరిస్తే - ఆ వ్యసన లోలత్వానికి దూరమౌతున్న కుటుంబాలు తిరిగి వూబిలో కూరుక పోతాయి. లక్షలాది కాపురాలు నాశనమౌతాయి. కేవలం డబ్బు కోసం చంద్ర బాబు ఆ తప్పు చేస్తే ఆయన్ను ప్రజలు క్షమించరు; చరిత్ర క్షమించదు. మద్య నిషేధం అమలు చేయడం, అది లేకుంటే ప్రభుత్వాన్ని నిర్వహణ చేత కాకుంటే - ప్రభుత్వాన్ని వదలి పోవాలి తప్ప నిషేధాన్ని రద్దు చేయడం నేరం! ★★

జమీన్‌రైతు

20.12.46

పేజీలు:8 వెల: 0-1-6

నెల్లూరు విఆర్ కాలేజి విద్యార్థుల సమ్మె

సెలక్షన్ పరీక్షలలో 350మంది సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు గాను 120మందిని ప్రిన్సిపాలు గారు డిటెయిన్ చేస్తూ వారు ఫైబ్రవరి పరీక్షకు పోవుటకు కావలసిందిగా నోటీసు ఇంపారు.

విద్యార్థి కాంగ్రెసు వారు ప్రిన్సిపాలును, కమిటీ కార్యదర్శిని దర్శించి, గత సంవత్సరం ఫిబ్రవరి పరీక్షలలో అటువు నియమంలో ఎక్కువ మంది విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు పంపకుండటమే కాకుండా, సెలక్షన్ పరీక్షలలో ప్యాసయిన కొన్ని పార్టులలో ఫిబ్రవరిలో తీసివేశారని, అదీగాక అప్పటి నుండి డిటెయిన్ చేసిన పార్టుకు ప్రత్యేకంగా చదువుట వలన కొరవి రెండు పార్టులకు మార్చిలో ఉద్యోగులు ఉండదని. వివరించి చెప్పారు. కాని వారి పద్ధతి మార్చుకోనందుకు 17తేది నుండి సమ్మె ప్రారంభించారు. 17తేది, 18తేది సమ్మె ప్రశాంతంగా జరిగింది.

18తేది మధ్యాహ్నం వి.వి. సీనియర్ విద్యార్థులైన శ్రీ వెంకటేశ్వర్లు, వై.వి. రామిరెడ్డి గార్లను కాలేజీ నుండి తీసివేస్తూ వారి ట్రాన్స్‌ఫరు సర్టిఫికేట్లు యూనివర్సిటీ రిజిస్ట్రారుకు పంపబడ్డాయని, యుక రానికి సంబంధించిన విషయాలను రిజిస్ట్రారు వల్లనే తెలుసు కోవచ్చునని వారికి నోటీసు పంపుతూ 20 తేది మూయవలసిన కాలేజీని 18తేది మధ్యాహ్నమే మూసివేశారు.

విద్యార్థులు జరిగిన సంగతులన్నీ ప్రధాన మంత్రి, విద్యామంత్రి, యూనివర్సిటీ ఉపాధ్యక్షులకు తెలియజేశారు. విద్యార్థులలో అందోళన ప్రబలి యున్నది.

అనాటి ఒక సినిమా ప్రకటన

క్రిస్మస్‌కు నెల్లూరు

50 ఏళ్ళ క్రితం ఈ వారం

వినాయకలో

క్రైస్తు ప్రభువు

లక్షల వ్యయంతో అమెరికాలో నిర్మాణమైన చిత్రం

For Christmas At Vinayak

CECIL B. DEMILLE'S

Spectacular Hit

"King of Kings"

Life of Jesus Christ

A Millon Dollar Production.

కొరవ 10 పేజీలో

శేషన్‌కూ రిమ్మ తెగులా?

ఎన్నికల్లో అవినీతిని సమూలంగా నాశనం చేస్తానని ప్రతిన బూని సంచలనం సృష్టించిన ఎన్నికల కమీషనర్ టి.ఎన్.శేషన్ రిటైర్ అయ్యే సమయంలో కూరాపిచారాన్ని దయ్యారు. ప్రభుత్వం తనకు కల్పించిన వసతులు, సదుపాయాలకు తోడుగా మరికొన్ని వస్తువులు తన వద్ద అట్టే ఉంచుకొన్నారట. వాటిని ఆయన నుండి తిరిగి రాబట్టటకు విద్యాచన్ సదస్ ఉద్యోగులు తలలు పట్టుకొని కూర్చొన్నారు. 1995లో కమీషనర్ 16 బ్యాగులు, బ్రీఫ్‌కేసులు, ఎయిర్ కండిషనర్లు, కూలర్లు, ఇతర ఫర్నీచరును ప్రభుత్వ సొమ్ముతో తెప్పుకొని వాటిని తిరిగి అప్పగించలేదట. శేషన్‌క్యాబినెట్ సెక్రటరీ, ప్లానింగ్ కమీషన్ మెంబరుగా ఉన్నప్పుడు ఎన్నో వస్తువులు తెప్పించుకొని ఉపయోగించినవి చేరట. ఎన్నికల సంఘం ఈయన గారి హయాంలో కొన్ని లక్షల రూపాయలు పైవేట్ లాయర్లకు చెల్లించింది. బ్రహ్మాండమైన పుట్టు రిమ్మతెగులు అని సామెత. నిజాయితీ విషయంలో అంత ప్రచారార్భాటం సృష్టించిన శేషన్ ఈ కక్కుర్తికి పాల్పడడం విచారకరం.

నెల్లూరు ఇ.వి. రఘురామమూర్తి

ధన్వజీవి రాఘవరెడ్డి

నెల్లూరు రాజరాజేశ్వరి దేవ అలయం కమిటీకి మున్సటి వరకు వ్యవహరించిన కె.వి.రాఘవరెడ్డికి అలయంతో రుణం తీరిందనే అర్థమైనది వ్యాఖ్య జమీన్‌రైతులో చదివి ఎంతో బాధ కలిగింది. రాఘవరెడ్డి అంటే కన్నా గుడిలోనే ఎక్కువ కాలం గడిపేవారు. అందువల్లే దేవాలయాన్ని అపూర్వంగా అభివృద్ధి చేశారు; కంచిస్వామి వద్దరని ఎక్కువ రోజులు నెల్లూరులో మకాం చేయించారు; ఇయేంద్ర సరస్వతి స్వయంగా రాఘవరెడ్డికి సవరత్న మాలిక బహూకరించడం

జనవాణి

మరువరాని విషయం. దేవస్థానం ఆదాయం నాలుగింట్లు పెంచిన రాఘవరెడ్డికి రాజరాజేశ్వరి దేవి అంత దండలు అన్నితంగా ఉంటాయి.

నెల్లూరు శారదాకుమార్

పురవీధుల్లో పురపాలక నేత

అప్పుడే తెల్లవారిందా అన్నట్లు నెల్లూరు పురపాలక సంఘం ఛైర్మన్ శ్రీ అనం వివేకానందరెడ్డి సింహపురి పట్టణ ప్రజలను మేల్కొలుపు తున్నారు. ప్రతి వీధిలోనూ మునిసిపల్ సిబ్బందితో తిరిగి, అక్కడి అవసరాలను గుర్తించి, వాటిని స్వయంగా చక్కదిద్దడం మంచి అలోచన. పూర్వం ఎసి సుబ్బారెడ్డి కూడా ఈ విధంగా ప్రజలతో కలసి పనిచేసే వారు. నిధుల కొరత లేకుంటే

మునిసిపాలిటీని వివేకానంద రెడ్డి అంతా బాగా అభివృద్ధి చేస్తారనడంలో సందేహం లేదు.

నెల్లూరు కె.శివప్రసాద్

పెళ్లిళ్లకు ఎక్కువ మందిని పిలవొద్దు!

పెళ్లి ఘనంగా జరగాలంటే చాలా మంది కోరిక. ఆ కోరికను తీర్చుకోడానికి వాళ్లు లోపమన్న అర్థిక పరమైన ఇబ్బందులూ; దూరప్రాంతాల నుండి రావలసిన బంధువులు పడే బాధలు వర్ణనాతీతం. లైంగిక సమస్యలతో సెక్సాలజిస్టులను సంప్రదించే దంపతులు పెళ్లయిన అంశాలను విశేతంగా పరిశీలిస్తే వివాహాలకు అహ్వానించబడే మర్యాదస్థులైన పెద్దలు నూతన దంపతుల మనస్సులలో విభిన్న బీజాలను నాటి వెళ్తున్నారు. సెక్సు విజ్ఞానం లోపించడంతో పాటు, భార్యా భర్తల మధ్య విభేదాలు తొలగిపోవవు, కొందరు దంపతులలో లైంగిక సమస్యలు ఏర్పడతాయి. ముఖ్యంగా మన సమాజంలో పెళ్లికి వచ్చే ఆహ్వానితులు చేసే కామెంట్లు దంపతుల మధ్య విభేదాలకు దారితీసే కారణాలలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. పెళ్లికొచ్చి అహ్వానితులు కొత్త దంపతుల గూర్చి ఏదేమిటా వ్యాఖ్య చేస్తూరు. కట్నం, మర్యాదల విషయంపై బంధువుల

కొరవ 11 పేజీలో

మార్కెట్ తరలిపోయినా చెత్తకంపు వదలని చిన్నబజారు

[illegible]

> చిన్నబజారులో కుళ్లిన చెత్తకంపు శాశ్వత శాపంగా కన్పిస్తూంది!

[illegible]

నెల్లూరులో జాతీయ స్థాయి నాటక పోటీలు!

[illegible] 1997 [illegible] 24వ [illegible] 2వ [illegible] 24/569-25 [illegible]



[illegible]

తెలుగుదేశం సమావేశంలో చేతులు కలిసే ప్రమాదం రాలేదు!

[illegible] 15వ [illegible] 24వ [illegible]

నెల్లూరు సంగతులు

[illegible]

వర్ష నష్టాలకు అధికారులు

[illegible]

[illegible] 11 [illegible]

కావలిలో పురపాలన పుణ్యాన ప్రతిరాత్రీ అమావాస్య రాత్రే!

[illegible]

ఆదిలక్ష్మి అమ్మవారి నగలు దొరికాయి

[illegible] 8వ [illegible] 20 [illegible]

జిల్లా వార్తలు

[illegible]

ఆక్రమణలు అడ్డుకునేవారే లేరా?

[illegible] 16వ [illegible]

[illegible] 10 [illegible]

రాపూరు వాసులపై చిట్వేలి పోలీసుల ప్రతాప మేమిటి?

[illegible]

అనుమసముద్రం పేటకు సంబంధాలు తెగాయి

[illegible]

కందిరీగల తుట్టె కదిలింది!

వద్దు వద్దను కొంటూనే మంత్రి వర్గంలో సమూల మార్పులు చేశారు ముఖ్య మంత్రి చంద్ర బాబు. మూడు నెలలకు పైగా మూడు, అంటూ చెప్పి మరోసారి వచ్చి, పార్లమెంట్ ఎన్నికల ముందు నుంచే ఎప్పటి కప్పుడు ఏదో ఒక సాకు చూపి మంత్రి వర్గ విస్తరణను వాయిదా వేస్తూ వచ్చారాయన. ఎమ్మెల్యేలలో ఆశ చావకుండా, బ్రతక కుండా చేస్తూ వచ్చారు. ఇక తప్పదు గనుక ఆ పుణ్యకార్యం జరిపిం చేశారు.

మంత్రి వర్గ విస్తరణ జరగనంత కాలం అందరి చూపూ ముఖ్య మంత్రి పైనే. అది జాస్తి అయిన తర్వాత అందరి శాపనార్థాలు కూడా ఆయనకే! ఇంత కాలం పార్టీలో చంద్ర బాబుకు ఎదురు లేదు. ఎమ్మెల్యేల అలకలు, అసంతృప్తులు ప్రక్కన పెట్టి, వారిని పూర్తిగా విస్మరించి పార్టీలో, ప్రభుత్వంలో తన వాక్కే వేదంగా చలామణి అయ్యేట్లు ప్రవర్తించా రాయన. తమకు ఏదో ఒక అవకాశం ఇవ్వక పోతారా అన్న ఆశతో ఎమ్మెల్యేలు సైతం ఓర్పుగా ఎదురు చూశారు. కాని మంత్రివర్గ విస్తరణలో ఆ అధ్యాయానికి తెరపడింది.

కందిరీగల తుట్టెను కదిలించి నట్లుగా వుంది విస్తరణ. పన్నెండు మంది కొత్త వారిని తీసుకు న్నప్పటికీ పన్నెండు పన్నెండ్ల మంది ఎమ్మెల్యేలు ఆశాభంగం పొందారు. వీరందరిలోకి ముఖ్యుడు హరికృష్ణ – హిందూపురం నుంచి ఎమ్మెల్యేగా గెల్చి వచ్చి అసెంబ్లీ నిప్పటికే చాలా ఓర్పుగా ఎదురు చూశారింత కాలం. కాని చంద్ర బాబు అదుపు పనికిరాని చెత్త క్రింద ప్రక్కన పారేశారు. ఎన్టీ రామారావు కుటుంబీకుల మీద తన ప్రభుత్వంపై పడినా అది అనార్థాలకు దారి తీస్తుందనే పుద్దేశ్యంతోనే వారిని నిరాకరించారు. అప్పుడు అదే వివాదం చంద్రబాబును ప్రతి ఘటించ డానికి ఎన్టీఆర్ కుటుంబీకులు ఏకమా తున్నారు.

వద్దు, వద్దనుకొంటూనే మంత్రి వర్గ విస్తరణ –
క్రుద్ధుడై, రుద్రరూపంలో కదనానికి సిద్ధమౌతున్న హరికృష్ణ –
మద్యంపై రాజీపడని రామోజీ ప్రారంభించనున్న జనజాగరణ!

హరికృష్ణ యువసేన అప్పుడే అల్టిమేటం కూడా ఇచ్చింది – 48 గంటల లోపల తప్పు సవరించు కోకుంటే తెలుగు దేశం పార్టీతో తెగతెంపులు తప్పవని!

మంత్రి పదవులు రాక ఆశాభంగం పొందిన ఎమ్మెల్యేలు హరికృష్ణ దగ్గర చేరే అవకాశం వుంది. అది ఇప్పటి కిప్పుడు జరగ పోవచ్చు గాని – జరిగేందుకు పెద్ద సమయం పట్టక పోవచ్చునన్న అంచనా! ఈనాటి వరకు పార్టీలో తిరుగులేని వ్యక్తిగా, ఎదురులేని శక్తిగా చలామణి అయిన చంద్ర బాబు ఇక నుంచి తనకు ప్రతిగా ఏర్పడే రాజకీయ కూటమితో పోరు సల్పవలసి రావచ్చు. హరికృష్ణ దగ్గర చేరే ఎమ్మెల్యేల సంఖ్యను బట్టి ఆ ఒత్తిడి తీవ్రత ఆధారపడి వుంటుంది. తెలుగు దేశం పార్టీలో ఏదారిగా జరుగు తున్న పరిణామాలు పరిశీలిస్తే ఈ సంఖ్య చిన్నదిగా మాత్రం వుండదని చెప్పవచ్చు. పదవుల విషయంలోనే కాక పనుల విషయంలోనూ చంద్ర బాబు వైఖరి పట్ల ఎమ్మెల్యేలు అసంతృప్తితో వున్నారు. తన పదవి, తన భవిష్యత్ తప్ప ఆయన తమ సంగతి పట్టించు కోవడం లేదనే అసంతృప్తి వారిలో ప్రబలంగా వుంది. చంద్ర బాబుకు సన్నిహితులైన మంత్రులలోనూ ఈ అభిప్రాయం వ్యక్తమవటం గమనార్హం. తమను విస్మరించి, తమ స్వేచ్ఛ హరించి, అన్ని పనులూ ఆయనే చేసుక పోతున్నారన్నది వారి ఆవేదన.

ఈ అసంతృప్తి నంతటినీ సమీకరించి చంద్ర బాబుకు రాజకీయంగా సవాల్ విసరగల సామర్థ్యం హరికృష్ణకు వుందా అన్నది సందేహం. ఆవేశంలో, దుడుకుతనంతో తప్పులు చేసి, చెడగొట్టు కోవడం జరిగితే తాను రెంటికీ చెడిన రేవడులవా తామనే భయంతో ఎమ్మెల్యేలు తటపటా యిస్తున్నారు. ఎదురు కలిసి వచ్చినా, రాకున్నా హరికృష్ణ మాత్రం రణ నినాదం చేస్తున్నారు.

* * *

ముఖ్య మంత్రి మంత్రి వర్గ విస్తరణను అంత హడావుడిగా జరిపించ డానికి మద్యపాన నిషేధం రద్దు ప్రయత్నమే కారణమని పరిశీలకుల అంచనా. నిషేధాన్ని ఎత్తివేస్తే ప్రజలలో ప్రతికూలత ఎదురు కావచ్చుని. రాజకీయంగా కవచం నిర్మించడం కోసం జిల్లాలలో పలుకుబడి కల్గిన వారిని ఏరి మంత్రులుగా నియమించారాయన. వీరందరూ ప్రజలలోకి వెళ్లి, వాస్తవ పరిస్థితులు వివరించి, నిరసన పెల్లుబక కుండా నివారిస్తా రన్నది ఆయన అంచనా!

* * *

మద్యపాన నిషేధం ఎత్తివేసే విషయంలో ఈనాడు పత్రికాధిపతి రామోజీ రావు అంతా రాజీ పడినట్లు కల్పించడం లేదు. అప్పటికే చంద్ర బాబు ఒక రాత్రంతా అదుపులోనే గడిపి నచ్చ చెప్పడానికి విశ్వ ప్రయత్నం చేశారు. కాని ఫలితం కల్పించ లేదు. మద్య నిషేధం సడలింపు చేసినా తన పత్రిక, టీవీల ద్వారా జన జాగరణ ఉద్యమం చేపట్టక తప్పదని; లేకుంటే ప్రజలలో తన పరపతి పతన మౌతుందని తేల్చి చెప్పారట రామోజీ రావు.

స్వర్ణముఖిపై ఆనకట్ట మీ ప్రభుత్వమే ఆపింది!

చంద్రబాబుకు జనార్దనరెడ్డి జాబు

వాకాడు దగ్గర స్వర్ణముఖి నదిపై బ్యారేజ్ కం హైలెవల్ రోడ్ బ్రిడ్జి నిర్మించే ప్రతిపాదనను తక్షణం ఆచరణలో పెట్టమని ముఖ్య మంత్రి చంద్ర బాబుకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి విజ్ఞప్తి చేశారు.

వరద నష్టాలు పరిశీలించ డానికి నెల్లూరు జిల్లా గగన తలంలో విహంగ వీక్షణం చేస్తూ మొన్న 20 తేది మధ్యాహ్నం హఠాత్తుగా వాకాడు దగ్గర, స్వర్ణముఖి వద్దున పక్షి వాలినట్లు వాలారు చంద్ర బాబు. అప్పుడాయన పరవళ్లు త్రొక్కుతున్న నదీ ప్రవాహం చూసి – వాకాడు ప్రక్కన వుండి దీని కింత కాలం బ్రిడ్జి కట్టలేదా అని వ్యాఖ్యానించారట. ఆయన వ్యాఖ్య అంతర్యం – నేదురుమల్లి స్వగ్రామానికి రోడ్డు వసతి లేదనే వెటకారంగా ధ్వనించింది. దీనిపై జనార్దన రెడ్డి చంద్రబాబుకు ఒక లేఖ వ్రాశారు.

"మీరు వాకాడు దగ్గర దిగారని పత్రికలలో చదివాను. మీ హెలికాప్టర్ ఆగిన స్థలం ప్రక్కనే ఒక పునాది రాయి – శైలాక్ – వుండడం చూసే వుంటారు అది స్వర్ణముఖి బ్రిడ్జికి సంబంధించిందే! 1990 లో నేను ముఖ్య మంత్రిగా పదవి స్వీకరించే నాటికి అక్కడ 3 కోట్ల ఖర్చుతో బ్రిడ్జి కట్టాలన్న ప్రతిపాదన వుండింది.

అయితే స్వర్ణముఖికి సంవత్సరంలో పదిరోజులకు మించి వరద రాదు. అంత స్వల్ప వ్యవధి కోసం అంత వ్యయం చేయడం అనవసరం అని భావించి, దాన్ని బ్యారేజ్ కం బ్రిడ్జిగా మార్పించాను. అక్కడ బ్యారేజ్ కడితే – వృధాగా సముద్రంలో కలుస్తున్న స్వర్ణముఖి నీళ్లతో 20 వేల ఎకరాలను సాగు యోగ్యం చేయవచ్చు. బావులలో ఉప్పునీటితో సతమత మౌతున్న 15 గ్రామాలకు మంచి నీరందించ వచ్చు; మరో 20 గ్రామాలలో భూగర్భ జల మట్టం పెరుగు తుంది. ఇన్ని ప్రయోజనాలు వుంటాయనే వుద్దేశ్యంతో ఒక పోలాయిల సంస్థ చేత ఈ బ్యారేజీకి డిజైన్ చేయించాను; పునాది రాయి వేశాను. అయితే ఈ లోగా ఎన్నికలు రావడంతో టెండర్లు పిల్చే పని ఆగిపోయింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన మీ తెలుగు దేశం ప్రభుత్వం ఆ పనిని రద్దు చేసింది. కోవూరు ఎమ్మెల్యే శ్రీ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, ఈ బ్యారేజ్ వల్ల నా గ్రామానికి తప్ప మరెవ్వరికి ప్రయోజనం లేదని ఎన్టీఆర్‌కి అబద్ధాలు చెప్పి, రద్దు ఉత్తర్వు వేయించారు. నేనా సంగతి ఎన్టీఆర్‌కు అప్పుడొక జాబు వ్రాశాను. నిజానికి ఈ బ్యారేజ్ వల్ల వాకాడుకు ఒక్క చుక్క నీరు రాదు. అది హైలెవల్ గ్రామం. అప్పటికైనా మీరు వాస్తవం గ్రహించి వాకాడు పథకం క్రింద ఈ బ్యారేజ్ నిర్మాణం చేపట్టండి; 20 గ్రామాల ప్రజలకు వుపకారం జరుగు తుంది."

ఇది జనార్దన రెడ్డి గారి లేఖ. చంద్ర బాబు చెవికి ఎక్కుతుందా?

నెల్లూరు రాజకీయాల్లో
విలక్షణుడు

జనార్దనరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి 24 వరకు ... తిరుపతి ... 25 వరకు నెల్లూరు; 26 వరకు వెంకటగిరి; 27 నుంచి 30 వరకు ... 31 వరకు ... తిరుపతి ... హైదరాబాదు ...

పోర్టుఫోలియో పసలేనిదా?

...

ముఖ్యమంత్రి దిగింది ఎవరి పరామర్శకు?

ముఖ్య మంత్రి శ్రీ చారా చంద్రబాబు నాయుడు 14 వరకు జిల్లాలో ...

...

45 నిముషాల ...

డిలర్ల హతం

...

బియిడి కాలేజిలో అష్టావధానం!

...12వ తేదీ ...

సీనియర్ సిటిజన్స్ దినోత్సవం

... 17వ ...

స్టోన్‌హౌస్ పేటలో మహిళ హత్య

...

... (45) ... 45 ...

నిప్పో ఓబులరెడ్డి భూరివిరాళం

... 10లక్షల ... 25లక్షల ...

కరవ 7 పేజీలో



"కళ్ళను కాటికంపకండి; కబోదులకివ్వండి"

నేత్రదాత తిక్కవరపు రామచంద్రారెడ్డి గారు

జననం ... 1926 మరణం 17.12.1996

... 17 ... 2.55కు, ... 71వ ... 4.30కి ...

తిక్కవరపు వెంకట శేషమ్మ — జీవితభాగస్వామి

తిక్కవరపు సుకుమార్ రెడ్డి — కుమారుడు

3/568, ... నెల్లూరు -524 002



సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా సాహితీవేత్త జొన్నాడ గోపాలరెడ్డి గారిని సన్మానిస్తున్న సంఘం అధ్యక్ష కార్యదర్శులు పి. శేషేంద్రనాథ్ బాబు, పి. వెంకట సుబ్బయ్య

తారుమారు

ఆఖరి పేజీ తరువాయి

అయినది. ఎవర్నో ఒకర్ని ఏదో ఒక రకంగా కదిలిస్తే నాలుగు మాటలని, తాను పని అనడం నేరమా! కాంగ్రెస్ వాదులను పూరికే వదలి పెట్టరు. జిల్లా రాజకీయాలు అంత రంజుగా వుండ బోతాయి.

స్వర్గీయ రాజగోపాల రెడ్డి అప్పుడు బ్రతికి వుంటే ఎంత సంతోష పడేవారో! తన జీవిత కాలం పొడుగునా, మొటుగా, రాజకీయాలు నడిపిన రాయన నిజాయితీతో. చేతిలో చిల్లిగవ్వ లేకుండా కొందరు పంది అనం ముఖ్యులను పోష్టులు పడి ఢీకొన్నారు. ఆయన జీవిత మంతా పోరాటాలతోనే గడిచి పోయింది. పదవి రుచి ఎరుగరు. తన కుమారుడు మంత్రి అయ్యే స్థాయికి ఎదగడం ఆయన కెంత సంబరం కల్గించి వుండేదో పాపం - ప్రాప్తం లేదు!

చంద్ర మోహన రెడ్డి పదవి ప్రాభవం కేవలం స్వయం నిర్మితం. స్వశక్తితోనే సాధించారు. రాజకీయ వారసత్వం, మంచి మార్పులం లేకుండా రాజకీయాలలో రాణించడం చాలా కష్టం. అది సాధించిన చంద్ర మోహన రెడ్డిని మనసారా అభినందిస్తున్నాము.

* * *

డాక్టర్ పరసా రత్నం మంత్రిత్వం నిజంగా ఆశ్చర్య కరం. పూహించని అదృష్టం అది. ఏ దశలోనూ రత్నం పేరు పరిశీలనలో లేదు; ఆ అవసరం పెద్దగ లేదు; ఆయన ప్రయత్నమూ లేదు; ఆయన తరఫున సిఫార్సులూ లేవు. జిల్లాలో ఒక హరిజన మంత్రిని తొలగించారు కాబట్టి, ఆయనకి అవకాశం వచ్చింది.

అసలు కుండా వచ్చినప్పటికీ రత్నం ఆ పదవికి అర్హుడే! విద్యాధికుడు - ఇంజినీర్యా సిహెచ్‌డి చేసి. ఛార్టెడ్ పొందా రాయన. విశ్వ విద్యాలయంలో పని చేశారు. సామాజిక, రాజకీయ వ్యవస్థల మీద నిర్దిష్ట భావాలు కల్గిన వారు. పేద ప్రజల పట్ల ఆర్ద్రత, ఛారటీతో చేయాలన్న ఆకృత వున్నాయి. సిద్ధాంతానికి కారణ మైమిటన్న సిద్ధాంత మీమాంస చేయగల్గిన మేధస్సు వుంది. విద్యా రంగంపై సైతం సమగ్ర అక్షర్యాసి వుంది.

ఆ అకడమిక్ దృక్పథం వల్లనే రాజకీయంగా వివాద రహితుడుగా వుండ గల్గుతున్నారు. ఎవర్నీ నిందించడం అలవాటు లేదు; తొందరపడి మాట్లాడరు; దురుసుతనం లేదు; నిదానంగా, తనకు కావలసిన కార్యం నెరవేర్చుకునే తత్వం. పరసా రత్నం వల్ల తెలుగు దేశం పార్టీకి రాజకీయంగా ఎటువంటి మేలూ జరగక పోయినా అపకారం మాత్రం జరగదు. పాంతీకి విద్య అయినను తెలిసిన విద్యే కాబట్టి, మంత్రిగా రాణిస్తారని ఆశిద్దాం!

* * *

ఉప్పు మంత్రి పదవులు పోయి రమేష్ రెడ్డి, దుర్గా ప్రసాదులు దుఃఖితులై వుంటే - మంత్రిత్వం చేజారి పోయిందన్న బాధతో కొమ్మి లక్ష్మయ్య నాయుడు, కంభం విజయ రామిరెడ్డిలు అసంతుష్టులై వున్నారు. వీరిద్దరికీ కూడా ఆశ వుండింది. పార్లమెంట్ ఎన్నికలలో తెలుగు దేశం పార్టీకి మెజారిటీ తెచ్చినది వీరిద్దరే! ఆ తర్వాత అప్పుడు పరిగణనకు రాలేదు. అదృష్టం అందరికీ ఒకేసారి కలిసిరాదు కదా! బెటర్ లక్ నెక్స్ట్ టైం!

* * *

రాయి తురాయి

8వ పేజీ తరువాయి

పెద్దన్నను ఎలుగెత్తి పిలవటం, ఇది మన పురాతన సంప్రదాయం. పాటంతా కరుణ రసంసేచనంతో నడుస్తూ దాని స్థాయి భావానికి దీటుగా శ్రోతల నేత్రాంచలాలలో కన్నీటి చుక్కల్ని నిలిపే పన్నీటి పాట - ఆ పాట.

మనందరితో పల్లెటూరి 'నడుపల ఇంటి'లో 3వ లేక 4వ తరగతిలోనే కలిసి చదివిన మరొక పల్లెపడుచు "కలికికామాక్షి"ని తీసుకొచ్చారు. ఇదిగో ఆమె చెబుతోంది; దాని యుగ్గ వినండి-

"కలవారి కోడలు కలికి కామాక్షి
కడుగు చున్నది పప్పు కడవలోపోసి
అప్పుడే వచ్చెను ఆమె పెద్దన్న"
కాళ్ళకు నీళ్ళిచ్చి - కన్నీళ్ళు నింపె
తుడుచుకో చెల్లెలా ముడుచుకో కురులు
చెవి మావారితో చెప్పిరావమ్మా!"

మా చెల్లెతో మీరే చూశారు గదా పెద్దన్నను. అప్పుడు నమ్మకం కుదిరిందా?

ఎంత కలవారి కోడలైనా,కాయ కష్టం తప్పని సరి; శ్రమ సౌఖ్యం వాళ్లకు బాగా తెలుసు. తిరిక చిక్కని పనిలో వెదిరిన ముంగురులు, పుట్టింటి దిగులుకు, పెద్దన్నను చూచిన ఆనందంతోటై "చెమ్మగిల్లిన కనులు" - కామాక్షి రూపాన్ని కళ్లకు గట్టి, కనువిందు చేసిన ఆ జానపద కవి ప్రతిభను ఎంత కొనియాడినా కొంత తక్కువే - వాళ్ల సైతం అధునాతన కవులకు గూడ స్ఫూర్తి నివ్వాయంటే కొందరికి ఆశ్చర్యం కలిగించ వచ్చు.

నేను సినిమాలో వినవస్తున్న జానపద గీతాలన్నీ. నాటి జానపదుల పాటలు నుండి తెరపాటలు గొట్టినవే. 'పెద్దమనుషులు' సినిమాలో కొసరాజు రాసిన "శివ శివ మూర్తివి గణనాథా" పల్లె పదం నుండి పెరుగొన్న పల్లవే. "గుండమ్మ కథ"లో పింగళి నాగేంద్రరావు రాసిన," కోలు కోలోయన్న కోలో నాసామి, కొమ్మలిద్దరు మొంచి జోడు",అదృష్ట వంతులు సినిమాలో ఆత్రేయ రాసిన
"కోడికూసే జాముదాకా
తోడురావా చందురూడ
కోడెకారూ కొత్త కోర్కెలు
కొసరు తున్నవి అందగాడా"

అనే పాటలు జానపదుల జానరిల నుండి కొల్లగొట్టినవే. కమ్మని పాటలు రాసి, నేటి మేటి కవులకు గూడ స్ఫూర్తినిచ్చిన నాటి జానపద కవులు ప్రాతఃస్మరణీయులు.

* * *

నేటి భారతం

2 వ పేజీ తరువాయి

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా మహాత్మా గాంధీ శిలా విగ్రహాన్ని అంటార్కిటికాలో ప్రతిష్ఠించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 16వ అంటార్కిటికా పరిశోధక యాత్రా బృందం ఈ బాధ్యతను స్వీకరించింది. భారత వాతావరణ శాఖకు చెందిన డా.ఎ.ఎల్. కోపర్ సారథ్యంలో 62మంది సభ్యులు గల ఈ బృందం డిసెంబర్ 12వ తేదిన అంటార్కిటికాకు బయలు దేరింది.

స్త్రీల కోసమే నా పోరాటం

"చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ పాలిట కవిగ్రహం అయ్యారు. ఆయన పాపాల ఫలితమే ఈ తుఫానులు, వరదలు. ఇది నా మాట కాదు వేదవ్యాసుల వారు ఎప్పుడో చెప్పారు" అంటూ వేదాంతం వల్లించారు లక్ష్మీ పార్వతి. ప్రస్తుతం మీరెలా ఉన్నారు అని అడిగితే - 'అనుక్షణం ఎన్టీఆర్ స్మృతులతో గడుపు తున్నాను - నేనేదో పోరాటం చేస్తున్నట్లు కనిపిస్తున్నాని గానీ నిజానికి నేను క్షణ క్షణానికీ మరణిస్తున్నాను. నేనొక జీవచ్ఛవాన్ని! అంటూ నిట్టూర్చారామె! 'పాతపట్నంలో 60శాతం మంది స్త్రీలు ఓట్లేసి గెలిపించారు. నన్ను అవమానించి నందుకు కాదు స్త్రీత్వాన్ని అవమానించి నందుకే చంద్రబాబుతో నా పోరాటం' అన్నదామె!

కోట్లకు పడగలెత్తిన సైంటిస్ట్

ఆయన ఒకప్పుడు ఇత విప్పుల కోసం నానా అగచాట్లు పడ్డారు! అప్పుడు ప్రపంచ సంపన్నుల జాబితా పరపన చేరి పోయిందాయన పేరు! ఆయన బెంగాల్‌లోని ఓ కుగ్రామంలో పుట్టారు! ప్రస్తుతం అమెరికాలో లేజర్ టెక్నాలజీలో మేటి సైంటిస్ట్‌గా వెలిగి పోతున్నారు. ప్రస్తుతం ఆయన ఆస్తిపాస్తుల విలువ 100కోట్ల అమెరికన్ డాలర్లకు పైమాటే! అంటే 3 వేల కోట్ల రూపాయలు. ఆయన పేరుతో 12పేటెంట్లు ఉన్నాయి. అది వాటికి రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కూడా పెరాపెరా, రెండు చేతులా ఆర్జిస్తున్నారు - ఆయన పేరు శ్రీ ఎం.కె. బౌమిక్ వయస్సు 65 సంవత్సరాలు అన్నట్లు అప్పుడాని! భౌమిక్‌గారూ! మీరు భారత దేశాన్ని 'దత్తత' తీసుకొంటే బాగుంటుందండీ!

విద్యా వాలంటీర్ -
మధ్య ప్రదేశ్ ధీమా!

నూతన సంవత్సరంలో మధ్య ప్రదేశ్ ప్రభుత్వం ఒక వినూత్న పథకం ప్రారంభించ నున్నది. దాని పేరు విద్యాహామీ పథకం! దీని క్రింద అడగని వాళ్ళదే పాపమన్నట్లుగా అయ్యవార్లను సరఫరా చేస్తారట! ఏ పూళ్ళోనైనా కాని 40మంది పిల్లలు లేదా పదిహేనుమంది తమకు చదువు చెప్పే అయ్యవారు కావాలని అర్జీ పెడితే ఆగమేఘాల మీద పంతుళ్ళను పంపిస్తారట! హరిజన, గిరిజన కాలనీలలో 25మందికి అయ్యవార్ని అందిస్తారట! ఈ విధంగా సంపూర్ణ అక్షరాస్యత సాధించ గల మన్నది మధ్యప్రదేశ్ ధీమా!

నెల్లూరుముచ్చట్లు

6వ పేజీ తరువాయి

రేషన్ షాపుల్లో నాసిరకం బియ్యం

నెల్లూరు టౌన్‌లోని రేషన్ షాపులకు నవంబరు నెలలో పంపిణీ చేయను పరమ నాసిరకం బియ్యం సరఫరా చేశారు. పురుగులు, భరించలేని వాసన; వీటిని ప్రజలెలా తినాలి కలెక్టర్ గారూ!

దుర్గాప్రసాద్ అనుచరుల ఆనందం

మాజీ సెకండరీ విద్యాశాఖ మంత్రి బల్లి దుర్గాప్రసాద్ పదవి పోయిన సందర్భంగా కొంత మంది ఆయన అనుచరులు గూడూరులో నానాహంగామా చేశారు. పలు సెంటర్లలో బాణా సంచాలు పేల్చి మంత్రి పదవి పోయిన సందర్భంగా తమ ఆనందాన్ని వింతగా వ్యక్త పరిచారు. ఈ పనిని చూస్తూ పలువురు విస్తు పోయారు. దుర్గా ప్రసాద్‌కు పదవి పోయిందనగానే రోడ్లు, భవనాల శాఖ గెస్ట్‌హౌస్ వెలవెల బోయింది.

మరణం

ముక్కు మూటి అంజనీరు తిక్క వరపు కోదండ రామిరెడ్డి సోదరుడు, రక్త, నేత్రదాతల సంఘ స్థాపకుడు తిక్క వరపు సుకుమార్‌రెడ్డి తండ్రి, పాతతరం రైతు, జగదేవి పేట వాస్తవ్యుడు ప్రస్తుతం నెల్లూరులో వుంటున్న తిక్క వరపు రామచంద్రారెడ్డి (70) 17తేది మరణించారు. రామచంద్రారెడ్డి పెంగాయ మొక్కల పెంపకంలో నిష్ణాతులు. పలువురు రైతులకు ఉచితంగా సలహా లిచ్చేవారు. కుమారుడు సుకుమార్‌రెడ్డిని సంఘసేవకు ప్రోత్సహించేవారు. ఆయనకు భార్యా, ఒక కుమారుడు ఉన్నారు.

పాయసం పద్యాలు

జయలలిత 'స్కాం'

హైలంకు 'పోయిస్ గార్డెన్' భవంతా?
కలర్‌టీవీలు దోచుట్ల కట్టెను
ఒళ్ళంతా!
'స్కాము'లతో పోయె 'పురుచ్చితలైవి'
పరువంతా-
ఆకులు పట్టుకొని ఏం లాభం
చేతులు కాలిన తర్వాత!!

'సింగిరెడ్డి'కి అభినందన

సింహపురి పురమందిరాన్ని ఐతిపేసి
అనర్ఘ్యపశుద్ధై, నరజాతుల పిల్లల తేసి
కవికోకిల ఐపొ ముఖప్రజ్ఞా-
పాటవముల పాకము చక్కగ జెప్పిన
'సినారె' పరిమళ ప్రవాహవేగ
వాక్సమృత్యుతికి అభినందన మిస్తా!!

శేషాద్రి సంగీతం

స్వర మధురిమలతో వీణా
వేణువయొలిన్
రాగాలు కలిపి, మృదంగ విన్యాస
స్వరములతో పోటీ!
మెప్పుల దరింపుల, తియ్యని
ప్రకంపనల వినంచి!
శేషాద్రిగారూ మీరు సంగీతోదయ
వరించి!

* * *

హంసధ్వని కమ్మని తెమ్మెరయు,
శంకరాభరణం జమ్మను
పులకింతల రసరుని రాగమయు,
కలగలిపిన
హిందూస్థానీ పంచామృతమయు,
ఆస్వాదించిన దేయా
మా సంగీతం 'పాకీ' అందించిన
'దేవదమరము'!

* * *

రాయి–తురాయి

* వాగు నీటిలా జలజలా
పారే జానపదుల జావళీలు.

[illegible]

అగ్నిమిత్ర

[illegible]

పంచాంగమ్

[illegible]

డిసెంబరు తిథులు

మార్గశిర శుద్ధ

[illegible]

మార్గశిర బహుళ

[illegible]

మాటలతో ఆట – 35

	1		2		3	4		5		6	
7			8			9				10	
		11			12			13	14		
	15			16			17				18
19			20	*		21		22		23	
		24					25				
	26				27				28		
29	30			31				32			33
			34				35			36	
		37				38			39		
	40				41			42			
		43				44					45

అడ్డం:

1. [illegible] (3)
3. [illegible] (2)
5. [illegible] (3)
7. [illegible] (2)
8. [illegible] (2)
9. [illegible] (3)
10. [illegible] (2)
11. [illegible] (2)
12. [illegible] (2)
13. [illegible] (3)
15. [illegible] (2)
16. [illegible] (2)
19. [illegible] (2)
20. [illegible] (2)
21. [illegible] (3)
23. [illegible] (2)
24. [illegible] (3)
25. [illegible] (2)
26. [illegible] (3)
27. [illegible] (3)
28. [illegible] (2)
29. [illegible] (3)
31. [illegible] (3)
32. [illegible] (2)
34. [illegible] (3)
35. [illegible] (2)
36. [illegible] (2)
37. [illegible] (3)
38. [illegible] (2)
39. [illegible] (3)
40. [illegible] (3)
41. [illegible] (2)
42. [illegible] "[illegible]" [illegible] (3)
43. [illegible] (3)
44. [illegible] (2)
45. [illegible] (1)

నిలువు:

1. [illegible] (2)
2. [illegible] (3)
4. [illegible] (3)
5. [illegible] (3)
6. [illegible] (3)
7. [illegible] (2)
11. [illegible] (2)
12. [illegible] (2)
14. [illegible] (2)
15. [illegible] (2)
16. [illegible] (3)
17. [illegible] (4)
18. [illegible] (3)
19. [illegible] (2)
20. [illegible] (3)
22. [illegible] (2)
24. [illegible] "[illegible]" [illegible] (3)
26. [illegible] (3)
27. [illegible] (3)
28. [illegible] (2)
29. [illegible] (3)
30. [illegible] "[illegible]" [illegible] (2)
31. [illegible] (3)
32. [illegible] (2)
33. [illegible] (3)
34. [illegible] (4)
35. [illegible] (2)
36. [illegible] (3)
37. "[illegible]" [illegible] (3)
38. [illegible] (3)
39. "[illegible]" [illegible] (3)

మాటలతో ఆట – 33 సమాధానాలు

[illegible]

తల్లీ కూతుళ్లు కలిసి సెక్స్‌డ్యాన్స్ చేస్తున్నారు!

[illegible]

ముసలి జ్యోతిలక్ష్మి పడుచు జ్యోతిమీనా వలపు నృత్యం చేస్తే వెర్రెక్కి చూసేవారు యువకులా? వృద్ధులా?

[illegible]

"విరుగానుక" చిత్రానికి జ్యోతి వెలిగించిన పాప

[illegible]

జనవరి నుండి చిరంజీవి కొత్త చిత్రం

[illegible]

అమితాబ్‌ను చూసి విజయశాంతి వాతలు!

[illegible]

నమోదు చేయబడిన చిత్రాల పేర్లు

[illegible]

కింద 11 పేజీలో



'బావొచ్చాడు' లో నగ్మా

నగ్మాతో నాకేంటి పోటీ?

రంభ రుసరుసలు

"రంభ నాకన్నా జూనియర్." అని నగ్మా బొంబాయి నుంచి వెలువడే ఏదో పత్రికలో చెప్పిందట. దాంతో రంభ అగ్గి బుగ్గి అయింది. "అదివరకు నా ఊసు ఎత్తడానికి? నగ్మాకు అప్పుడు హిందీలో సినిమాలు లేవు. నేను అయిదు హిందీ పిక్చర్స్‌లో చేస్తున్నాను. అందుకే ఆమెకు కన్నెర్ర. ఆమె 'యారాన్యార్' హిందీ సినిమాలో 'బూపిస్' ఉదువుల్లో నటించింది. నేనలా నటించడం లేదే. అసలు నాకు ఆమెకు పోటీయా? తెలుగులో, తమిళంలో నేను రెండేళ్ళ వరకు కాల్‌షీట్లు ఇవ్వలేను. అలా నేనింకా బిజీ అయిపోతానని [illegible] రేకుని నాకు పోటీగా వుంది నా ఛాన్సులు కొన్ని కాజేసేలా ప్రయత్నిస్తోంది. ఆమె పప్పులు ఉడుకుతాయా?" అంది రంభ. [illegible]

మీనా అదృష్టం

[illegible]

"నిధి"

[illegible]

జురాసిక్‌పార్క్‌ను మించిన సంచలనం కాసులవర్షం కురిపిస్తున్న హాలీవుడ్ థ్రిల్లర్

ఇండిపెండెన్స్‌డే

[illegible]

చిత్రసమీక్ష

గ్రద్దలూరు గోపాలరావు

[illegible]

కింద 11 పేజీలో



[illegible]

జిల్లావార్తలు

4 పేజీ కొరవ

కాకర్లవారి పాళెం ప్రజల కష్టాలు!

వెంకటాచలం మండలం కాకర్లవారి పాళెంలో బిసి, ఎస్సీలకు 1986లో ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చింది. ఈ స్థలం కాల్వకు ఆవలిగట్టున ఉన్నందున వంతెన కూడా నిర్మించి ఇచ్చారు. కాని ఇటీవల కురిసిన వర్షాలకు కాలువలోకి నీరు రావడం వల్ల గ్రామస్థులంతా గుళ్లలోనూ, బళ్లలోనూ కాలక్షేపం చేయాల్సిన దుస్థితి దాపురించింది. ఈ కాలువలో రోడ్లకు అప్పటి పలు ప్రభుత్వ [illegible]

[illegible] కార్యవర్గ సభ్యులుగా వి. నరసింహారావు, ఎం. కొండయ్య, బి. శ్రీనివాసరావు, షేక్ రఫీ, ఎ. బ్రహ్మానంద రావులను నియమించారు.

అల్లూరులో అన్నదానం

తాను అత్యంత అభిమానించే అక్క అల్లంపాటి కృష్ణవేణమ్మ పెద్దకర్మ రోజున 11తేది, అల్లూరులో కాటంరెడ్డి విష్ణువర్ధనరెడ్డి అన్నదానం నిర్వహించారు. ప్రతి ఒక్కరికీ బంతిలో కూర్చోబెట్టి తానే దగ్గరుండి వడ్డించారు విష్ణు. స్వర్గీయ అల్లంపాటి రమణారెడ్డి సతీమణి అయిన కృష్ణవేణమ్మ, విష్ణుకు [illegible]

దత్తాత్రేయ జయంతి

[illegible] దత్తాత్రేయ జయంతి వేడుక 24తేది జరుగుతుంది. ఆ రోజు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి తెలియ జేస్తోంది.

సంగం డీలర్ల వితరణ

[illegible] ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపారు. డీలర్ల [illegible]

అభ్యుదయ సేవాసంస్థ కార్యవర్గం

[illegible] 15తేదిన జరిగింది. డాక్టర్ వై.వి. [illegible]

50ఏళ్లక్రితం

3వ పేజీ కొరవ

26.12.46 నుండి "[illegible]" (తెలుగు) [illegible]

గూడూరు

[illegible]

-కృష్ణ

* * *

[illegible]

-[illegible]

[illegible]

[illegible]	0-5
[illegible]	1-8
[illegible]	21-5
[illegible]	9-7
[illegible]	16-3

నెల్లూరు ముచ్చట్లు

స్టీం బోటు

[illegible] 18తేదీ 3 1/2గం.లకు [illegible]

[illegible] 500/-లు [illegible]

అదెమిటా?

[illegible] రు.15/-లు [illegible]

వారఫలాలు

(21.12.96 నుండి 27.12.96 వరకు) [illegible] 25 వరకు [illegible] 26 నుండి [illegible]



మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1పాదం)

[illegible]



వృషభం

(కృత్తిక 2,3,4, పాదాలు, రోహిణి, మృగశిర 1,2పాదాలు)

[illegible]



మిధునం

(మృగశిర 3,4పాదాలు; ఆర్ద్ర; పునర్వసు 1,2,3పాదాలు)

[illegible]



కర్కాటకం

(పునర్వసు 4వ పాదం; పుష్యమి; ఆశ్లేష)

[illegible]



సింహం

(మఖ; పుబ్బ; ఉత్తర 1వపాదం)

[illegible]



కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు; హస్త; చిత్త 1,2పాదాలు)

[illegible]

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.

[illegible]



తుల

(చిత్త 3,4 పాదాలు; స్వాతి; విశాఖ 1,2,3 పాదాలు)

[illegible]



వృశ్చికం

(విశాఖ 4పాదం ; అనూరాధ; జ్యేష్ఠ)

[illegible]



ధనుస్సు

(మూల; పూర్వాషాఢ; ఉత్తరాషాఢ 1పాదం)

[illegible]



మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు; శ్రవణం; ధనిష్ఠ 1,2పాదాలు)

[illegible]



కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు; శతభిష; పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

[illegible]



మీనం

(పూర్వాభాద్ర 4వపాదం; ఉత్తరాభాద్ర; రేవతి)

[illegible]



[illegible]

నెల్లూరు సంగతులు

4 పేజీ తరువాయి

వెల్లూరు జిల్లా వ్యవస్థ ముఖ్య, కాలంగి కదులకు వచ్చిన వరదలకు దెబ్బతిన్న ప్రాంతాలల్లో సత్వర పునరావాస కార్యక్రమాల పర్యవేక్షణకు, అధికారులను పంపినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ పాలంకి వరావు చెప్పారు. సూళ్లూరుపేటకు ఆర్.వి.రావు, తడకు నాగేశ్వరరావు, దొరవారి సత్రంకు వజ్రాస్, నాయుడుపేటకు రాఘవరెడ్డి, కోటకు రవిప్రకాష్, బాలాయపల్లికి జి. వెంకటస్వామి రెడ్డి లను పంపారు. జిల్లా మొత్తం మీద ఈ కార్యక్రమాలను జాయింట్ కలెక్టర్ డాక్టర్ నాగేశ్వరరావు పర్యవేక్షిస్తారు. నష్టాల వివరాలు సేకరించమని అధికారులను ఆదేశించామని, వాటిని ప్రభుత్వానికి పంపుతామని తెలియ జేశారు.

కపాడి పాళెంలో పక్కా గృహాలు

రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి బి. రమేష్‌రెడ్డి 15తేది నెల్లూరు టౌనులోని కపాడి పాళెంలో 212 పక్కా గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో మంత్రి మాట్లాడుతూ 116 పక్కా గృహాలను అరవ పాలెంకు, 96తెలుగు పాలెంకు మంజూరు చేసినట్లు చెప్పారు. కపాడి పాలెంకు సిమెంటు రోడ్డు వేయుటకు పదవ నిధుల నుంచి గ్రాంట్ మంజూరు చేయిస్తా మన్నారు. ఈ ప్రాంతాల అభివృద్ధికి తమ పదవి కాలంలో కృషి చేస్తానని మంత్రి వాగ్దానం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రామసుబ్బారెడ్డి, జిల్లా హౌసింగ్ బోర్డు మేనేజర్ సుబ్రహ్మణ్య శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మబలిదానం గ్రంథావిష్కరణ

వై.ఎస్. శాస్త్రి, విద్వాన్ సుబ్బరాయుగుప్త రచించిన అమరజీవి ఆత్మబలిదానం గ్రంథాన్ని అమరజీవి జిల్లా ఆశయ సాధన సమితి అధ్యక్షులు సిసి సుబ్బరాయులు శెట్టి ఆవిష్కరించారు. 15తేది మూలాపేటలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద సభ నిర్వహించారు. ఆచార్య పిసిరెడ్డి, పొట్టి శ్రీరాములుతో తనకున్న పరిచయాలు వివరించారు. పొట్నూరి సుబ్రహ్మణ్యం అమరజీవి పేరుతో పోస్టల్ స్టాంపు విడుదల చేయాలన్నారు. తుమ్మల రామప్రసాదరెడ్డి ఈ సందర్భంగా వస్త్ర దానం చేశారు. సభలో ఆర్.దేవదాసు, జివి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు వర్ధంతి సభ

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సభ, నెల్లూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 15తేది పొందురంగ అన్నదాన సమాజంలో జరిగింది. సభ తరువాత డప్పులతో మేళతాళాలతో ఆత్మకూరు బస్టాండు వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహం వద్దకు వచ్చిన పూల మాలలు వేశారు. నెల్లూరు జిల్లా పేరు పొట్టి శ్రీరాములు పేరుగా మార్చాలని, ఈ మేరకు ప్రభుత్వంపై వత్తిడి చేయాలని వైశ్య ప్రముఖులు ప్రతిన బూనారు. కొండాయ పాలెం సెంటర్‌లో గల వాత్సల్య నిరాధార బాలుర వసతి గృహంలో పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కనమర్లపూడి తిరుమలరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్. చిన్నయ్య, వైశ్య ప్రముఖులు దొమిశెట్టి కాశయ్య, గుర్రపల్లి మోహనరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జెరాక్స్ ఓనర్ల సమావేశం!

నెల్లూరు జిల్లా జెరాక్స్ ఓనర్ల అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం 15తేది నెల్లూరులో జరిగింది. ఈ సమావేశానికి రాఘవేంద్ర జెరాక్స్ అధినేత డి.సి. హరిబాబు అధ్యక్షత వహించారు. జెరాక్స్ వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న పెక్కు సమస్యలను సమావేశంలో చర్చించారు.

నూతన పంథాలో ప్రజల వద్దకు పాలన

జనవరి 1 నుంచి 10తేది వరకు జరిగే ప్రజల వద్దకు పాలన, శ్రమదానం కార్యక్రమాలు నూతన పంథాలో అమలు చేయాలని రాష్ట్ర రవిన్యూ కార్యదర్శి జె.సుధీర్ చెప్పారు. వైట్హౌస్ మీటింగ్ హాలులో జేసిల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామ స్థాయిలో ప్రాథమిక సౌకర్యాలైన త్రాగునీరు పారిశుధ్యం, ఆరోగ్యం, విద్య కుటుంబ నియంత్రణ రహదారుల పరిరక్షణ వంటి విషయ కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రజలను భాగస్వామ్యులను చేసి తమ సమస్యలు పరిష్కరించు కొనే విధంగా చేయాలన్నారు. శ్రమదాన కార్యక్రమంలో ఈసారి పరిసరాల శుభ్రత, చెట్ల పెంపకానికి ప్రాముఖ్యత నిస్తారట.

సినిమా

9వ పేజీ తరువాయి

"అందరూ హీరోలే" సూర్యక్రియేషన్స్ "సుప్రభాత సాక్షిగా" ఈశాన్యం పిక్చర్స్ "పెదరాయుడి గారి అబ్బాయి" విజయతేజ కంబైన్స్ "మాఫియాగాంగ్" ఆర్.ఆర్.పిక్చర్స్ "మినిస్టర్ గారి అల్లుడు" వార్త్ ఈస్ట్ పిక్చర్స్ "భారత రాక్షసుడు" లక్ష్మీ శ్రీనివాసా ఆర్ట్ ఫిలిమ్స్ "విద్యాపురాల్ని మిఠాయి" శ్రీ వరసిద్ధి వినాయక మూవీ మేకర్స్ "వినాయక స్వామి కటాక్షం" శాంతినికేతన్ "కొదమ సింహాలు". జయసాయి కళ్యాణదేవేప్స్ "మన్నించుమా ప్రియా". రోహిణి ప్రొడక్షన్స్ "నా మొగుడు అమాయకుడు". రాశి ఆర్ట్స్ "శ్రీవారి కోరిక - శ్రీమతి కానుక". ఎస్.వి.ఎస్.మూవీ మేకర్స్ "అమ్మా వస్తున్నాను".

ఆలస్యంగా కనుగొన్న విషయం

కస్తూరి రాజా దర్శకత్వంలో "ఎట్టువట్టిరాజా" అనే తమిళ చిత్రం - గ్రామీణ నేపథ్యంలో తయారవుతోంది పల్లె పడుచుగా కుష్బూ నాయిక పాత్ర నిర్వహిస్తోంది. తమిళనాడులో ఒక పల్లె ప్రాంతంలో సగం పైగా చిత్రీకరించ బడింది. పల్లె పొలాలలో, దొంక దారులలో నడిచే పలుమ వచ్చినప్పుడల్లా కుష్బూ పాదరక్షలు ధరించింది. అది మాతరన్ షూహిల్ట్ మాటు! రాస్తే చూసినప్పుడే అది బయట పడింది. "ఇదేమిటమ్మా - సుష్బూ వేసింది పెద పల్లెపిల్ల వేషం. ఆ పాదరక్షలు ధరించి నటించవచ్చా?" - అని డైరెక్టర్ జాట్లు పీక్కున్నాడు. "మరి కాళ్ళకు ఏ ముల్లో గుచ్చుకొని సెప్టిక్ అయితేతే నాగతేం కాను అసలు మీరు షూటింగ్ సమయంలోనే గమనించ వలసింది." అంది కుష్బూ. కస్తూరి రాజా నెత్తి బాదుకున్నాడు. మళ్ళీ రీషూట్ చెయ్యాలంటే ఎంతో పెట్టుబడి...

కుష్బూ [illegible] పాడైంది! ఉమా చిత్రం దర్శకత్వం మారిన పరిస్థితి ఏర్పడిందని కస్తూరి రాజా!

వెరైటీ టైటిల్ "A"

"ఓంకారం" చిత్రంలో తెలుగు సినిమా రంగానికి డైరెక్టర్‌గా పరిచయమయ్యే ఉపేంద్ర హీరోగా ఒక కన్నడ చిత్రం డిసెంబర్ 9న బెంగళూరులో మొదలైంది. ఈ చిత్రం టైటిల్ "A". ఇదే చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేయాలని ఉపేంద్ర తలపోస్తున్నారు.

చిత్రసమీక్ష

9వ పేజీ తరువాయి

పాతవార్ని ప్రజలకు విముక్తి కలిగించి మనశ్శాంతిని ఇచ్చి స్వేచ్ఛా వాతావరణాన్ని ఏర్పరచిన జూలై4న నేడు అమెరికాకే కాదు - యావత్తు ప్రపంచానికి "ఇండిపెండెన్స్ డే"గా అమెరికన్ ప్రెసిడెంట్ (బిల్‌పుల్మర్) ప్రకటిస్తారు. అంతా హాయిగా ఊపిరి పీల్చుకుంటారు.

అంతరిక్షంలో ఏర్పడ్డ స్పేస్ గ్రాఫ్స్ నీలినీడ నగరం మీద మృత్యు ఛాయలా విస్తరించు కోవటం, అగ్ని జ్వాలల తెంతరలు ప్రజ్వరిల్లటం, భవనాలు కూలటం భయాందోళనలు చెలరేగటం, అంతరిక్ష పోరాటం ఇవన్నీ ఒళ్ళు గగుర్పాటు కలిగే దృశ్యాలు. డిజిటల్ టెక్నాలజీ, కంప్యూటర్ సినిమేషన్ కలిపి స్పెషల్ ఎఫెక్ట్స్ తీసుకొచ్చారు. ఈ స్పెషల్ ఎఫెక్ట్స్ సృష్టించిన జర్మన్ దేశస్థుడు వాల్కర్ ఏంజెల్ నటుడు. ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగుతుంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జురాసిక్ పార్క్ తర్వాత అంత వేగంగా ప్రేక్షకులను ఆకర్షించి, బిలియన్ డాలర్ల కనక వర్షం కురిపిస్తున్న చిత్రం ఇది.

నటీ నటులంతా గొప్పగా నటించారు. ముఖ్యంగా విల్‌స్మిత్, ప్రమాదావస్థలోనూ వినోదాన్ని వ్యక్తం చేస్తూ, చూపిన నటన అభినందనీయం. దర్శకుని ప్రతిభ గణనీయం.

ప్రజా సంక్షేమం కోసం, విశ్వ శాంతి కోసం ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాలని, అదృశ్య వినాశక శక్తుల్ని ఎదిరించాలన్న సందేశాన్ని అందిస్తుంది ఈ చిత్రం.

జనవాణి

3 పేజీ తరువాయి

సృష్టించే విభేదాల వల్ల, సున్నిత మనస్కులైన కొత్త దంపతుల మధ్య విభేదాలు ఏర్పడే ప్రమాదాలున్నాయి. పెళ్లి కూతురు, పెళ్లి కొడుకు తరుఫున నిజమైన ఆప్తులను మాత్రమే గుర్తించి వివాహాలకు ఆహ్వానిస్తే సగం సమస్యలు తీరుతాయి. పెళ్లికి అధిక సంఖ్యలో ఆహ్వానితులు రాకపోతే స్టేటస్‌కు భంగమనుకొని మధ్య తరగతియులు వాతలు పెట్టుకోవద్దు!

నెల్లూరు డాక్టర్ ఆ.రాజగోపాలరెడ్డి

రాజకీయ నాయకులు నీతిగా మసలుకోండి!

రాజకీయాలు శాశ్వత మనుకొని కొందరు విర్ర వీగు తుంటారు. కాని ప్రస్తుతం దేశంలో సంభవిస్తున్న పరిణామాలు చూస్తుంటే రాజకీయ నాయకులు నీతిని అందర్ను కోవాలని సూచిస్తున్నాయి. ప్రధాని పదవి వెలగబెట్టిన పి.వి. నరసింహా రావు, ఆయన సహచర కేంద్ర మంత్రులు ఎన్నో కేసుల్లో ఇరుక్కొని బయటు పడలేక చస్తున్నారు. నిరంకుశంగా వ్యవహరించిన జయలలిత నైతం ప్రస్తుతం జైలు జీవితం గడుపు తున్నది. కాబట్టి నేతలు నీతిమాలిన వ్యవహారాలకు పదవిలో ఉన్నప్పుడు, లేనప్పుడు దూరంగా ఉండటం బెటర్.

గుడ్లూరివారిపాళెం ఆ.వెంకటరెడ్డి

విద్యుత్‌శాఖ అన్యాయం

విద్యుత్ శాఖకు నెలనెలా బిల్లులు తప్పని సరిగా చెల్లించే సామాన్య వినియోగ దారుడంటే లోకువ. మామూలుగా విద్యుత్ శాఖ వారు బిల్లులను నెల మొదటి వారంలో ఇస్తారు. వాటిని రెండవ వారంలోనే కట్టాలి. 21తేది దాటితే లైన్ కట్ చేసి 50 రూపాయల జుల్మానా విధిస్తున్నారు. లోగడ 30తేది వరకు నామ మాత్రపు జుల్మానాతో బిల్లులు కట్టించు కొనేవారు. 50రూపాయలు బిల్లు కట్టే వారికి కూడా 50రూపాయల జుల్మానా విధించడం అన్యాయం. పారిశ్రామిక వేత్తలకు లక్షల రూపాయలు రాయితీ ఇచ్చే విద్యుత్ బోర్డు, సామాన్యులపై తమ ప్రతాపం చూపడం మానుకోవాలి. ఈ విషయమై ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలి.

గూడూరు ఆవుల కొండయ్య

కార్డురేటు తగ్గించండి

పోస్టాఫీసులో 15పైసల కార్డు, రెండు రూపాయల కార్డు పెట్టారు. 15పైసల కార్డు ఎందుకు ఉపయోగించాలి, రెండు రూపాయల కార్డు దేనికి వాడాలో పోస్టల్ డిపార్టుమెంట్ వివరించడం లేదు. కాని వ్రాసిన 15పైసల కార్డులు మాత్రం తిరిగి వ్రాసిన వారికే వస్తున్నాయి. 15పైసల కార్డు తల్లి దండ్రుల క్షేమ సమాచారాలకు పరిమిత మయ్యేట్లుంది. బడ్జెట్ ప్రకటించే సమయంలో కేంద్ర ఆర్థిక మంత్రి రేట్లు ఎందుకు పెంచారో సరిగా వివరించలేదు. కాంపిటీషన్ పేరు పెట్టి 2రూపాయలు చేయడం అన్యాయం. ప్రజలు 75పైసల ఇన్‌లాండ్ కవరులో పోటీల వివరాలుపోస్ట్ చేస్తే, ఏం చేస్తారు? ఇకనైనా పోస్టల్ ఉన్నతాధికారులు కాంపిటీషన్ కార్డును 1 రూపాయకు తగ్గించడం ఉత్తమం.

నెల్లూరు వాస్తు రామచంద్ర

చెత్తవల్ల దుర్వాసన

మునిసిపాలిటీ వారు ఈ మధ్య టౌనులోని చెత్తను మూలాపేట ఎవరమ్మ ఇరుగాలమ్మ గుడి దగ్గర పోస్తున్నారు. వీరికి తోడుగా ఒక ఆక్వా కంపెనీ వారు రొయ్యల తలలను ఈ ప్రాంతంలోనే వేసి వెళ్తున్నారు. దీని వల్ల నరసింహ కొండ రూటులో వెళ్లేవారు ముక్కులు బిగ పట్టుకొని పోవాల్సి వస్తున్నది. మునిసిపాలిటీ కంపోస్టు యార్డులు వేరే ప్రాంతంలో వున్నప్పుడు అక్కడ కొత్తగా ఎందుకు చెత్త పోస్తున్నారో అర్థం కావడం లేదు.

పొట్టేపాళెం పి. సుబ్బరామయ్య

ఒక్క రాత్రిలో

మొదటి పేజీ తరువాయి

[illegible]

ఇంద్రప్రస్థంలో సింహపురి వెలుగు

[illegible]



[illegible]

తరువ 7 పేజీలో

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, Offset Printing at Nayagara Paper Products (India) Limited, Nellore